క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న గ్రామస్తులు

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సర్పంచ్ మరిపల్లి యాదయ్య, అధ్యక్షుడిగా బండ యాదగిరి, ఉపాధ్యక్షులుగా కొంపెల్లి గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా పబ్బు హన్మయ్య, సహాయ కార్యదర్శిగా ఆళ్ల సోమప్ప, కోశాధికారిగా గూదె మధులతో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంతు, రిటైర్డ్ ఎంఈఓ బద్దం యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కాముల వీరయ్య, యాస నర్సిరెడ్డి, అంతటి వెంకటయ్య, కొనన ఉప్పలయ్య, వల్లపు సైదులు, బొడిగె మత్స్యగిరి, శ్రీకాంత్, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీ..

సంస్థాన్ నారాయణపురం: బీఆర్ఎస్ మహ్మదాబాద్ గ్రామ కమిటీని మంగళవారం గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవితవిద్యాసాగర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గూడూరు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా జనగాం నవీన్, ప్రధాన కార్యదర్శిగా నల్లబోతు చైతన్య, కోశాధికారిగా ముత్యాల శివశంకర్‌ను ఎన్నుకున్నారు.

జైపాల్ రెడ్డి జయంతి



రామన్నపేట : జైపాల్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్‌రెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, ఎండీ జమీరొద్దీన్, ఆకవరపు మధుబాబు, గోదాసు పృథ్వీరాజ్, మహ్మద్ బషీరుద్దౌలా, గురుకు శివ, ఎండీ అక్రం, నాసర్, కూనూరు క్రిష్ణ, ఎర్ర శేఖర్, కేశవదాసు వెంకటేష్, బర్ల స్వామి, లవనం సాయి, మోటె క్రాంతి, నోముల ప్రవీణ్, పరమేష్, చెరుకు మహేష్, అజార్, రిజ్వాన్ పాల్గొన్నారు.

దేవి రమేష్‌కు సన్మానం

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన దేవి రమేష్ ఇటీవల జేఎన్‌టీయూ నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. మంగళవారం గ్రామానికి చెందిన పలువురు రమేష్‌ను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జక్క శ్రీనివాస్, ఇండ్ల కరుణాకర్, చింతిగారి యాదగిరి, మూల నర్సింహులు, నీల రమేష్, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

చౌటుప్పల్ : తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రవేశం కోసం ఈ నెల 22లోపు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీప మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 6వ తరగతి ప్రవేశంతోపాటు 7నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లకు ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ విద్యార్థులకు దరఖాస్తు రుసుం రూ.125 ఉండగా ఇతరులకు రూ.200 ఉందన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బోగారంలో 'మన గుడి - మన పూజ'



గోవుకు పూజలు చేస్తున్న భక్తులు

రామన్నపేట : తిరుమల తిరుపతి దేవస్థానం వారు చేపట్టిన మన గుడి–మన పూజ కార్యక్రమంలో మంగళవారం మండలంలోని బోగారంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గోవుకు పూజలు నిర్వహించారు. గోపూజ విశిష్టతను భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు సన్మానం

యాదగిరిగుట్ట: మండలంలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కాల్వ సుజాత, ఎంపీపీ చీర శ్రీశైలం, ఆత్మకూరు(ఎం) జడ్పీటీసీ నరేందర్ గుప్తా, మున్సిపల్ కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంధారపు భిక్షపతి, ఆర్యవైశ్యులు చంద సాయిబాబా, నువ్వుల రమేష్, శివనాగేందర్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



సంస్థాన్ నారాయణపురం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, ముద్దంగుల నర్సింహ, ఉప్పల లింగస్వామి, నాగరాజు, కరెంటోత్ శ్రీనివాస్, మందుగుల బాలకృష్ణ, బుజ్జి, ఏపూరి సతీష్, ప్రవీణ్‌రెడ్డి, చంద్రారెడ్డి, ధన్‌రాజ్, నర్సింహ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

గుండాల : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని వస్తాకొండూర్ సర్పంచ్ పిట్టల హేమలత అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వాలీబాల్, క్యారమ్‌బోర్డు, చెస్, కబడ్డీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, బహుమతి దాతలు వంగాల పరశురాములు, బట్టమేకల మధు, కోటిలింగం, మార్కెట్ డైరెక్టర్ శ్రీను, సీతయ్య, సంతోష్‌రెడ్డి, యాట రాజు, పీఈటీ మధు, పూర్ణచందర్ పాల్గొన్నారు.

నీర్నెములలో వాలీబాల్ పోటీలు

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలో మంగళవారం గ్రామస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. యువకులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యురాలు నోముల ధనమ్మ, గోవర్ధన్, సుర్వి సతీష్, రామచంద్రం, సుర్వి రమేష్, శ్రీధర్, జెట్టి శివప్రసాద్, శివ, తరుణ్, ఉపేందర్, మల్లేష్, శ్రవన్, మహేష్, రాంబాబు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో దేశ్‌ముఖి ప్రీమియర్‌లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని మంగళవారం ముగిసింది. విజేతలకు సర్పంచ్ దుర్గం స్వప్న నరేశ్ నగదు బహుమతి, షీల్డ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల వెంకటేశ్, నరేంద్రసింగ్ ధోని, నాయకులు దాసర్ల జంగయ్య, దుర్గం కృష్ణ, దుర్గం జంగయ్య, దుర్గం బుచ్చయ్య, కర్రోళ్ల నర్సింహ, దాసర్ల మశ్చేందర్, కర్రోళ్ల వెంకటేశ్, జక్కల దశరథ, జక్కల శంకర్, జక్కల శివకుమార్, ఆర్గనైజర్లు రవి, రాజు, వెంకటేశ్, సాయి, కొండల్, కృష్ణ, ప్రశాంత్ పాల్గొన్నారు.

బీబీనగర్: బీబీనగర్, పల్లెగూడెం, పడమటి సోమారం, భట్టుగూడెం గ్రామాల్లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్, ముగ్గుల పోటీల విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు . ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ బస్వయ్య, నాయకులు జంగయ్య, లింగారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని జనగాం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మంగళవారం సర్పంచ్ కురుమిద్ద కళమ్మనాగరాజు బహుమతులు పంపిణీ చేశారు.



గుండాల : విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ హేమలత



రామన్నపేట: వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ ఉపేందర్



సంస్థాన్ నారాయణపురం : బహుమతులు అందజేస్తున్న సర్పంచ్



భూదాన్‌పోచంపల్లి: విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



చౌటుప్పల్ : క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్ : ఎస్టీయూ–టీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లూరి రమేష్, ప్రతినిధులు ఇండ్ల శ్రీనివాస్, సప్పిడి సుదర్శన్‌రెడ్డి, గోశిక గణేష్, బకనగారి జంగయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ తంగడపల్లి గ్రామ మాజీ అధ్యక్షుడు రావుల స్వామి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగుదాల రమేష్, రావుల స్వామి, వీరమళ్ల సత్తయ్య, సామకూర యాదయ్య, ఇప్ప వెంకటేష్, బత్తుల లింగస్వామి, శివ పాల్గొన్నారు.

నర్సింహకు నివాళి

వలిగొండ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నర్సింహ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మంగళవారం నర్సింహ మృతదేహాన్ని ఎంపీపీ నూతి రమేష్, ఎంపీడీఓ గీతారెడ్డి సందర్శించి నివాళులర్పించారు.

ఆర్థికసాయం అందజేత



భువనగిరి : ఆర్థికసాయం అందజేస్తున్న బీజేపీ జిల్లా నాయకులు

భువనగిరి : పట్టణానికి చెందిన పబ్బ ఆగులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు సహకారంతో మంగళవారం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగాం నర్సింహచారి,పూస అంజన్,పబ్బ నర్సింహ, గణేష్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం



ఇంటింటి సర్వే చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని కమలానగర్‌లో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం శీతా కాల ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఇందులో భా గంగా 'అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లే ని యువతపై' ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు దుర్గం సాయివర్ధన్, వి. జ్యోతి, అనసూయ, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు ప్రారంభం

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో కౌన్సిలర్ సీస విజయలక్ష్మీ క్రిష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీధి దీపాలను మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, కౌన్సిలర్లు వాణి భరత్ గౌడ్, మల్లేష్ యాదవ్, సరోజ హరీష్ పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



వలిగొండ : అయోధ్య శ్రీరాముడి అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం): రహీంఖాన్‌పేటలో అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలో మంగళవాకం ఫీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పనుమటీ నరేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, చేగూరి శంకర్, మురళీధర్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, చేగూరి అంజయ్య, రాజమల్లు, సతి రెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లి, కూరెల్ల మోదుగుకుంట, రహీంఖాన్‌పేట, మోదుబావిగూడెం, లింగరాజుపల్లిలో మంగళవారం అయోధ్య అక్షింతలకు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

భువనగిరి జిల్లా వ్యాప్తంగా సోమ, మంగళ వారాల్లో సంక్రాంతి, కనుమ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ల ఎదుట రంగు రంగుల ముగ్గులు వేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు పతంగులు ఎగురవేశారు. పట్టణాల నుంచి చాలా మంది తమ సొంతూళ్లకు రావడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్



యాదగిరిగుట్ట : స్కై ఫైర్ కైట్‌ను ఎగురవేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



గుండాల : శివాలయంలో వ్రత పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు



తుర్కపల్లి : ముగ్గు వేస్తున్న చిన్నారి



భువనగిరి : పతంగులు ఎగురవేస్తున్న యువకులు

ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం

భువనగిరి రూరల్ : ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని రూరల్ ఎస్సై సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని వడపర్తి గ్రామంలో రాజరాజేశ్వరి టెక్స్‌టైల్స్, బాలాజీ కేబుల్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలిమినేటి కష్టారెడ్డి, ఎంపీటీసీ జిట్ట శారద ఆంజనేయులు, మెరుగు మదు, మల్లేశం, బొమ్మ నర్సయ్య, పాండాల మైసయ్య, రాజ్‌కుమార్, వెంకటేశం, శ్రీశైలం పాల్గొన్నారు.

వడాయిగూడెంలో..

మండలంలోని వడాయిగూడెంలో సర్పంచ్ మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణా గౌడ్‌లు పాల్గొన్నారు. తిమ్మాపురంలో వల్దాస్‌రాజ్ కాళభైరవ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆ యా కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మల వెంకట స్వామియాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, నాయకులు ఎలిమినేటి కష్టారెడ్డి, బల్గూరి మదుసూదన్‌రెడ్డి, కడమంచి ప్రభాకర్, ర్యాకల శ్రీనివాస్, కంచి మల్లయ్య, జక్క రాఘవేందర్‌రెడ్డి, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, చిందం మల్లికార్జున్, బోయిని పాండు పాల్గొన్నారు. వడాయిగూడెంలో శ్రీకృష్ణా యూత్ ఆధ్వర్యంలో ముద్దసాని చందుగౌడ్, రాసాల మల్లేశ్ యాదవ్ జ్ఞాపకార్థం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, కోట పెద్దస్వామి, శెట్టి యాదగిరి, చుక్కల శంకర్, బబ్బూరి శంకర్ గౌడ్, శెట్టి శ్రీశైలం, శ్రీశైలం పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో మెర్సిశ్రీ జయంతి సందర్భంగా ఎస్‌వీఎస్ యూత్ మెర్సి ఇంటర్‌నేషనల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం మెర్సి ఇంటర్‌నేషనల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఇటుకాల చిరంజీవి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి నర్సిరెడ్డి, గూడెపు పాండు, బాలెంల దుర్గయ్య, యుగేందర్,కందారి రమేష్, దాసరి వీరలక్ష్మి, బైరెడ్డి సందిప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామంలో మంగళవారం పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తూరి మాధురి, నాయకులు బూర్గు రాణి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం సంకాంత్రి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించుకున్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

రామన్నపేట : రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామంలో సోమవారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలను నిర్వహించారు. విజేతలకు కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గాదె శోభారాణి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, తొల్పునూరి చంద్రశేఖర్, ఉయ్యాల శ్రీనివాస్, అండాలు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలో ప్యారారం, ఫక్కీరుగూడెం గ్రామాల్లో సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు .

వలిగొండ : మండలంలోని మాందాపురం గ్రామంలో సోమవారం ప్రవాస భారతీయుడు సోలిపురం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మండలంలోని సంగం గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బాతారాజు బాల నర్సింహ సహకారంతోల బహుమతులు అందజేశారు. మండలంలోని వర్కటట్‌పెల్లి స్వర్గీయ కలకోటి కృష్ణమాచారి జ్ఞాపకార్థం నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు సంగంకు చెందిన బాతరాజు బాల నర్సింహ సౌజన్యంతో బహుమతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, రాం రెడ్డి, సోలిపురం ఉపేందర్ రెడ్డి, సత్యనారాయణ, మల్లేశం, కృష్ణ, స్వామి, బాల రెడ్డి, సత్తయ్య, మాడుగుల యాదగిరి, వెంకటేశం పాల్గొన్నారు.



అడ్డగూడూరు : విజేతకు బహుమతి అందజేస్తున్న నాయకులు



రాజాపేట : బహుమతులు అందజేస్తున్న పీఆర్ ఫౌండేషన్ సభ్యులు



వలిగొండ : బహుమతులు అందజేస్తున్న శ్రీకాంత్ రెడ్డి



భువనగిరి రూరల్ : ముగ్గులను పరిశీలిస్తున్న ఎస్ఐ సంతోష్ కుమార్



రామన్నపేట : మునిపంపులలో బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



బొమ్మలరామారం : ప్యారారంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు



భువనగిరిరూరల్ : బహుమతులు అందజేస్తున్న నాయకులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుండాల : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



అడ్డగూడూరు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

గుండాల : గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010–11బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, అంజయ్య, విష్ణు, నరేందర్, విద్యా వలంటీర్లు అయిలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006–07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ బహూకరణ



ఫ్రీజర్ బాక్స్ బహూకరిస్తున్న క్లబ్ ప్రతినిధులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాక గ్రామ పంచాయతీకి మర్రి నర్సిరెడ్డి స్మారక ట్రస్టు సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఐకాన్ ఆధ్వర్యంలో ఫ్రీజర్ బాక్స్‌ను (శవ పేటిక) మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ తీగల మోహన్‌రావు, ఎంపీటీసీ మర్రి వసంతనర్సిరెడ్డి, క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ కోడె సతీష్ కుమార్, జీఎస్టీ కో–ఆర్డినేటర్ జిల్లా దశరథ, గోపగోని యాదగిరి, రొక్కం నీలం రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, విజయమోహన్, బొమ్ము శేఖర్, పెద్దులు, అయితరాజు గాలయ్య, పిట్ట రాములు పాల్గొన్నారు.

ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ : బీఎస్పీ అధినేత్రి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలను సోమవారం బీఎస్పీనాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంతోపాటు దేవలమ్మనాగారం గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి పంపిణీ చేవారు. ఈ కార్యక్రమాల్లో గణేష్, శంకర్,అనిల్, నవీన్, శివ, వంశీ, విష్ణు, వెంకటేష్, అజయ్, శివాజీ, క్రాంతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.